క్లుప్తంగా

అయోధ్యకు ఆహ్వానం



ఆహ్వాన పత్రాన్ని చూపుతున్న భారతి స్వామి

జంగారెడ్డిగూడెం: అయోధ్యలో ఈనెల 22వ తేదీన జరగనున్న బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి దేశ వ్యాప్తంగా 4వేల మంది స్వామిజీలను ఆహ్వానించిన విషయం తెలిసిందే. దానిలో భాగంగా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం సాయి ఆశ్రమానికి చెందిన అనఘానంద భారతి స్వామికి ఆహ్వానం అందింది. స్వామిజీ మాట్లాడుతూ బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపన రామరాజ్య స్థాపనకు శంకుస్థాపనగా నిలిచి తీరుతుందని పేర్కొన్నారు.

నూకాలమ్మకు వెండి సమర్పణ

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం శ్రీ చక్ర సహిత శ్రీ నూకాలమ్మకు రజత వస్త్ర తయారీకి శుక్రవారం అమెరికా నుంచి వంగా రాము దంపతులు తమ కుమార్తె జైశ్రీసంయుక్త పుట్టినరోజు సందర్భంగా 10 తులాల వెండి, నౌడు మంగినాయుడు, రామలక్ష్మి కుటుంబసభ్యులు 10తులాల వెండి సమర్పించారు. కాగా ఈనెల 22న అత్యంత ప్రతిష్టాత్మకంగా అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠ పురస్కరించుకుని అమ్మవారి దేవస్థానంలో విశేష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన తెలిపారు. అలాగే ఈనెల 25న లోక కళ్యాణం కోసం 59వ చండీహోమం నిర్వహిస్తున్నట్లు ప్రధానఅర్చకుడు మనోజ్‌శర్మ తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం ఆలయ నిర్మాణ కర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి దంపతుల పర్యవేక్షణలో అమ్మవారి క్యాలెండర్‌ను ఉత్సవకమిటీ చైర్మన్ వాగ్వాల పుల్లారావు, ఆలయ కమిటీసభ్యుల ఆధ్వర్యాన ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఈమని శశికుమార్, కేఎల్ఎస్ ధనకుమార్, ఆలయ, ఉత్సవకమిటీ సభ్యులు, భక్తులు మాడ శ్రీదేవి, పసుమర్తి రమాదేవి, సామ్రాజ్యలక్ష్మి, ఎర్ర నాగేశ్వరరావు, కొత్తగుండ శ్రీనివాస్, చోడవరం రంగారావు, భవిరిశెట్టి నాగబాబు, సత్యనారాయణ, ఎర్ర అప్పారావు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

చింతలపూడి: సంక్రాంతి సందర్భంగా కపిల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన క్రికెట్ పోటీలు ముగిశాయి. మండలంలోని రాఘవాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో శుక్రవారం ఫైనల్స్ నిర్వహించారు. రాఘవాపురం గ్రామానికి చెందిన అక్షర టీమ్ విజేతగా నిలిచి రూ.50,116 ప్రైజ్‌మనీ, కప్‌ను అందుకుంది. వైఎస్సార్ సీపీ నాయకుడు మూలుగ మాటి సుధాకర్, గిరి భోగారావు, పోతునూరు సొసైటీ చైర్మన్ గోవర్ధనరెడ్డి చేతుల మీదుగా విజేతలకు ప్రైజ్‌మనీ, కప్‌ను నిర్వాహకులు అందజేశారు.

సొమ్ము రికవరీ చేయాలి

పోలవరం రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో జరిగిన అవకతవకల్లో రూ.1,71,000 సొమ్ము రికవరీ చేయాలని డ్వామా జిల్లా విజిలెన్స్ అధికారి ఏవీ విజయలక్ష్మి అన్నారు. పోలవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పని చేసే సిబ్బంది రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షించుకోవాలని సూచించారు. రానున్న కాలంలో ఈ పనులపై మరింత తనిఖీలు పెరుగుతాయని, సిబ్బంది నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలన్నారు. మండలంలో 720 పనులను రూ.16 కోట్లతో చేపట్టారు. 13 పంచాయతీల్లో ఈ పనులు చేయగా, గ్రామ స్థాయిలో గత 10 రోజులుగా ఆడిట్ సిబ్బంది సమావేశాలు నిర్వహించి పనుల వివరాలను తెలిపారు. ఈ పనులపై వచ్చిన లోపాలను గుర్తించి సిబ్బంది నుంచి రికవరీ చేయాల్సిన సొమ్మును వెంటనే చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో చేసే పనులపై మండల స్థాయి అధికారులు కూడా తనిఖీలు చేసి లోటుపాట్లు ఉంటే వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీల వారీగా జరిగిన పనుల వివరాలు, రికవరీకి సంబంధించి సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి, ఏపీడీ కె.పురుషోత్తమరావు, క్లస్టర్ ఏపీడీ పి.దామోదరరావు, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పీ ఎం.గోవింద్, ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీడీవో జి.శ్రీను, ఏపీవో వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ యామల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

పోలవరం రూరల్: పోలవరం మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొమ్ముగూడేనికి చెందిన పట్టెం కొవ్వాడయ్య, రామకుమారిలకు 10 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి సంతానం లేరు. ఈనెల 14వ తేదీ నుంచి రామకుమారి కనబడటం లేదని భర్త కొవ్వాడయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ఇద్దరి అరెస్ట్

పోలవరం రూరల్: పోలవరం మండలంలోని పైడిపాకకు చెందిన జెట్ల జయరాజును 5 లీటర్ల సారాతో, ఎన్టీఆర్ కాలనీకి చెందిన మల్లి గంగను 5 లీటర్ల సారాతో పట్టుకుని అరెస్టు చేసినట్లు పోలవరం ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు. ఈ ఇద్దరిని కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు.

సామాజిక సాధికారతకు అంబేడ్కర్ విగ్రహమే సాక్ష్యం

విజయవాడకు తరలి వెళ్లిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు



ద్వారకాతిరుమల: అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న దళిత నేతలు



పోలవరం రూరల్: విజయవాడ వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి



కుక్కునూరు: కుక్కునూరు నుంచి విజయవాడ తరలి వెళుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చింతలపూడి: ఎయిమ్ ఆధ్వర్యాన విజయవాడ తరలి వెళ్తున్న యువత



కామవరపుకోట: విజయవాడ వెళుతున్న అంబేడ్కర్ అభిమానులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు



జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో సమతా ర్యాలీ నిర్వహిస్తున్న సీఎస్‌టీఎస్ కళాశాల విద్యార్థులు



జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి



బుట్టాయగూడెం: విజయవాడ బయల్దేరుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి

ద్వారకాతిరుమల: సామాజిక సాధికారతకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహమే సాక్ష్యమని పలువురు దళిత నేతలు కొనియాడారు. విజయవాడ నడిబొడ్డున నిర్మించిన 206 అడుగుల అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద ఎత్తున ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు బస్సుల్లో తరలి వెళ్లారు. ముందుగా వారంతా మండల కేంద్రం ద్వారకాతిరుమలలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎక్కడో ఊరి చివరన, ఎస్సీ కాలనీల్లో అంబేడ్కర్ విగ్రహం ఉండటాన్నే దశాబ్దాలుగా చూస్తున్నామని అన్నారు. అంబేడ్కర్ ఏ ఒక్క వర్గానికో, ఏ ఒక్క కులానికో చెందిన వారు కాదని, ఆయనో దేశ సంపదని జగనన్న చాటి చెప్పారన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు జగనన్న అందించిన భరోసాను, సాధించిన సామాజిక సాధికారతను ప్రజానీకానికి తెలియజెప్పడానికి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురవుతున్న పీడిత, అణగారిన వర్గాలకు అది భరోసా ఇచ్చేదిలా ఉందన్నారు.

సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారు

బుట్టాయగూడెం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. విజయవాడ నడి ఒడ్డు ఏర్పాటు చేసిన సామాజిక సమతా మహా శిల్పం ఆవిష్కరణకు పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి సుమారు 33 బస్సుల్లో 1,500 మందికి పైగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా బుట్టాయగూడెం నుంచి బయల్దేరిన బస్‌లను ఎమ్మెల్యే బాలరాజు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మిలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సుమారు రూ.2.50 లక్షల కోట్లు అందజేసిన సామాజిక న్యాయ సంస్కర్త సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, డీఎల్‌పీఓ రజావుల్లా, తహసీల్దార్ శారా శాంతి, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.శ్రీహరి, ఎంపీటీసీ తెల్లం రమణ, సర్పంచ్‌లు పెడకం విజయలక్ష్మి, కుంజా దుర్గమ్మ, ఉయికే బొజ్జి, ఎంపీటీసీ గాలి దుర్గారావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలవరం మండలం నుంచి బయల్దేరిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

పోలవరం రూరల్: విజయవాడలో జరిగే అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి పోలవరం మండలం నుంచి అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు తరలి వెళ్లారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 206 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి ఆధ్వర్యాన ఉదయం పోలవరం నుంచి భారీ స్థాయిలో తరలి వెళ్లారు. విజయవాడ వెళ్లే బస్సులను ఎంపీపీ జెండా ఊపి ప్రారంభించారు. మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ పాల్గొన్నారు.

విజయవాడ తరలి వెళ్లిన అభిమానులు, కార్యకర్తలు

కుక్కునూరు: రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 206 అడుగుల సామాజిక న్యాయ మహాశిల్పం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలం నుంచి అంబేడ్కర్ అభిమానులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పిలుపు మేరకు మండలం నుంచి మూడు బస్సుల్లో అభిమానులు, కార్యకర్తలు అంబేడ్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్ళినట్లు పార్టీ మండలాధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యూత్ కన్వీనర్ రాయి రవి, అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బొక్కే వెంకటేశ్వరరావు, మల్లెల చంటి నాయుడు, కుక్కునూరు ప్రసాద్, కొల్లు ప్రభాకర్, అంబేడ్కర్‌వాదులు పాల్గొన్నారు.

ఎయిమ్ ఆధ్వర్యాన సమతా సంకల్ప సభకు తరలిన యువత

చింతలపూడి: విజయవాడ సామాజిక సమతా సంకల్ప సభకు స్థానిక ఎయిమ్ (అంబేడ్కర్ మిషన్) ఆధ్వర్యాన ఎస్సీ యువత భారీగా తరలి వెళ్ళారు. విజయవాడలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల భారీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేస్తుండటంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు భారీగా తరలి వెళ్ళారు. ఎయిమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు, కారుల్లో భారీగా సభకు తరలి వెళ్ళడం విశేషం. ఎంపీడీఓ మురళీకృష్ణ, ఎయిమ్ నాయకులు కాకర్ల సత్యనారాయణ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎయిమ్ నాయకులు పాల్గొన్నారు.

దళిత వర్గాలకు పెద్దపీట

కామవరపుకోట: రాష్ట్రంలోని దళిత వర్గాలకు పెద్ద పీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. శుక్రవారం విజయవాడలో అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలో అంబేడ్కర్ అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. తడికలపూడిలో జెడ్పీటీసీ కడిమి రమేష్ ఆధ్వర్యంలో, కామవరపుకోటలో సర్పంచ్ కరిపోతు అనూష ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రమేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాష్ట్ర పదవులలో అత్యంత ప్రాధాన్యతనిచ్చి సముచిత స్థానం కల్పించారన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ అభిమానులు నానాది సాగర్, కరిపోతు భాగ్యరాజు, మానుకొండ సాగర్, ఖండవల్లి ప్రవీణ్, దాసు, ఖండవల్లి సుమంత్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎస్‌టీఎస్ కళాశాల విద్యార్థుల సమతా ర్యాలీ

జంగారెడ్డిగూడెం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో శుక్రవారం సమతా ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీకి గుర్తుగా అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారని, దానిపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం నుంచి 300 మంది

జంగారెడ్డిగూడెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ నేపథ్యంలో శుక్రవారం జంగారెడ్డిగూడెం నుంచి 300 మంది విజయవాడ బయల్దేరి వెళ్లారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి విజయవాడ వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఓ అద్భుత ఘట్టమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్, పెసరగుంటి త్రిమూర్తులు, వైఎస్సార్ సీపీ నాయకులు బత్తిన చిన్న, గెద్దాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

జంగారెడ్డిగూడెం రూరల్: విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా మండలంలో వాడవాడలా ఆయన విగ్రహాలకు పూలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాసపురంలో సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ జుజ్జవరపు తాతారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పోల్నాటి రాజా, పోల్నాటి నానిలు పాల్గొన్నారు. లక్కవరంలో ఎంపీపీ కొదమ జ్యోతి, సర్పంచ్ గెల్లా వెంకట రమణలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్సులను ప్రారంభించారు. చల్లవారిగూడెం ఆర్అండ్ఆర్ కాలనీ నుంచి వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు బద్దే ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో విజయవాడ పయనమై వెళ్లారు.

రాష్ట్రానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన సీఎం జగన్

చింతలపూడి: అణగారిన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 206 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర గౌరవాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రపంచ వ్యాప్తం చేశారని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు అన్నారు. విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శుక్రవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్ళారు. నియోజకవర్గ సమన్వయకర్త విజయరాజు, ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డిలు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కార్యకర్తలతో విజయవాడ బయల్దేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజా సుధాకర్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, సర్పంచ్ ఆర్‌వీఎస్ రామారావు, మైనార్టీ సెల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ జిలాని, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గంధం చంటి, కాపు సంఘం నాయకులు జి.రాజేష్ నాయుడు, యూత్ నాయకులు వెంపా కృష్ణ, మండల ఎస్టీ నాయకులు రామరాజు నాయక్, బీసీ నాయకులు బి చెంచమరాజు, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఎం.దిలీప్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.ఇమ్మానియేలు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఎస్.కాంతారావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెం రూరల్: శ్రీనివాసపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దృశ్యం



చింతలపూడి: అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు బయల్దేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న విజయరాజు

ఎర్ర కాలువ ముంపులో తాడువాయి శైవక్షేత్రం



ఆలయ ప్రాంగణంలో వరద నీరు

జంగారెడ్డిగూడెం రూరల్: ఏలూరు జిల్లాలో దక్షిణ కాశీగా పేరుగాంచిన జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి క్షేత్రాన్ని వరద నీరు వీడటం లేదు. ఇటీవల సంభవించిన తుఫాన్ కారణంగా క్షేత్రం పరిసరాలతో పాటు గుడి లోపల కూడా వరద నీరు చేరి ఎటూ కదలక నిలిచిపోయింది. దీంతో క్షేత్రానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇదిలా ఉండగా క్షేత్రంలో ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 5 రోజుల పాటు తిరునాళ్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. అయితే ఎర్ర కాలువ వరద నీటి ముంపు నుంచి క్షేత్రం బయట పడకపోవడంతో ఈ ఏడాది ఉత్సవాలు ఎలా చేయాలో తోచని పరిస్థితిలో పాలక మండలి సభ్యులు ఉండిపోయారు. ఏటా వరదలు సంభవించినప్పుడు, వర్షాకాలంలో వరద నీటి ప్రవాహానికి వీరేశ్వరస్వామి క్షేత్రం నీట మునుగుతూ వస్తోంది. కొద్ది రోజులకు తగ్గుముఖం పడుతూ వచ్చేది. ఈ ఏడాది వరద నీరు ఎటూ కదలక నీరు నిలిచిపోవడంతో ఆలయం ముంపులో ఉండిపోయింది. వరద నీటిని బయటకు పంపించేలా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని దేవస్థానం పాలక మండలి సభ్యులు కోరుతున్నారు.

ఎంపీ శ్రీధర్‌బాబుకు వినతి

తాడువాయి శైవక్షేత్రం వరద నీటి ముంపు నుంచి బయట పడేలా చర్యలు తీసుకోవాలని పాలక మండలి సభ్యులు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. నీటి ముంపులోనే క్షేత్రం ఉండటంతో ఉత్సవాల నిర్వహణకు ఇబ్బంది తలెత్తుందన్నారు. సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

వైఎస్ఆర్ బీమా అందజేత



నగదును అందజేస్తున్న కమిషనర్ ఎస్.రాంబాబు

చింతలపూడి: నగర పంచాయతీ పరిధిలోని కొవ్వూరిగూడెంలో ఇటీవల మృతిచెందిన కొక్కిరగడ్డ కుమారి మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్ఆర్ బీమా ద్వారా మంజూరైన రూ.10 వేలు నగదును కమిషనర్ ఎస్.రాంబాబు అందజేశారు. స్థానిక నగర పంచాయితీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కుమారి కుమార్తె గౌరికి నగదును అందజేశారు. త్వరలోనే ప్రభుత్వం ద్వారా వైఎస్ఆర్ బీమా సొమ్ము కూడా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గంధం చంటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.ఇమ్మానియేలు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఎస్.కాంతారావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు, దళిత సంఘం నాయకులు కె.నాగేశ్వరరావు, కొవ్వూరి వెంకటేశ్వరరావు, పేర్రాజు, బి.ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

పొగాకు రైతులతో సమావేశం



సదస్సులో మాట్లాడుతున్న ఆది శేషయ్య

కొయ్యలగూడెం: పొగాకు బోర్డు పరిధి వేలం నిర్వహణాధికారిణి ఎం.గ్రేస్ మార్గరేట్ ఆధ్వర్యాన గవరవరం, బొప్పరామన్నగూడెం గ్రామాలలో పొగాకులో ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్, గ్రేడింగ్ అనంతరం ఉత్పత్తి అయిన పొగాకు యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రాంతీయ అధికారి ఎం.ఆదిశేషయ్య మాట్లాడుతూ పండుగల్ల పొగాకు ఇక నుంచి వేలం కేంద్రంలోనే అమ్ముకొనుటకు బోర్డు రైతులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐటీసీ కంపెనీ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, పీఎస్ఎస్ ప్రతినిధి నారాయణ మాట్లాడుతూ రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతులు, నిర్ణీత కోటా మేరకు విస్తీర్ణం తగ్గించి ఎకరా దిగుబడి పెంచాలని సూచించారు. ఆకు రెలుపు, క్యూరింగ్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

రెస్టారెంట్‌పై విజిలెన్స్ దాడులు



రెస్టారెంట్‌లో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారుల బృందం

జంగారెడ్డిగూడెం: రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కరణం కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని తినేరా మల్టీ క్యూజిన్ రెస్టారెంట్‌పై విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు తనిఖీలు దాడులు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ యూజీ విల్సన్ మాట్లాడుతూ తినేరా రెస్టారెంట్‌లో ఆహార పదార్థాలకు కృత్రిమ రంగులు కలుపుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. దాడుల్లో భాగంగా ఆహార పదార్థాలు పరిశీలించామని, కృత్రిమ రంగులు కలిపినట్లుగా గుర్తించి, ఆయా ఆహార పదార్థాల నమూనాలను సేకరించి, ల్యాబ్‌కు పంపించామన్నారు. అదేవిధంగా ఆహార పదార్థాల్లో వినియోగించేందుకు ఉంచిన 100 గ్రాముల తూకం కలిగిన 15 రకాల కృత్రిమ రంగు డబ్బాలను గుర్తించి, వాటిని ధ్వంసం చేసినట్లు వివరించారు. కాగా, ల్యాబ్‌కు పంపిన నమూనాలకు సంబంధించి వచ్చిన నివేదిక ఆధారంగా తినేరా మల్టీ క్యూజిన్ రెస్టారెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. దాడుల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కావ్యా రెడ్డి, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

లీగల్ నోటీసు

మహారాజశ్రీ చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS.No:108/2021

అను నెంబరు గల దావాలో
వాది : వల్లా గంగాధర్ .... మరియు
ప్రతివాది : సాధు రత్న ప్రభ అలియాస్ రాణి ....
అను వారిపై రికవరీ బాకీ నిమిత్తం రికవరీ చేయుటకు ప్రతి వాదికి కోర్టు ద్వారా సమన్సు పంపినప్పటికీ వివిధ అడ్రస్ దావాలో తిరస్కరించుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి 22.01.2024 ఉదయం10 గం.లకు చింతలపూడి కోర్టుకు హాజరుకావలసినదిగా తెలియజేయడమైనది. కోర్టు నందు లేని ఎడల మీ పరోక్షమున తీర్మానం చేయగలరు. ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చింతలపూడి — కె.సూరయ్య B.A.L.L.B., అడ్వకేటు,
తేది: 19.01.2024

పత్రికా ప్రకటన

[illegible]

తేది 13-01-2024 — [illegible] D.A.E, B.A.B.L, అడ్వకేట్, H.No. 15-1-60, Road No. 3 [illegible] (TS)